# బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

-సిద్దిపేట మాదిరిగా దుబ్బాక అభివృద్ధి చేస్తా

-కష్టకాలంలో ప్రభాకరన్నకు అండగా నిలవాలి

-మంత్రి హరీష్‌రావు



9 లో




# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 3 | నవంబర్ | 2023 | పేజీలు : 9




# అభివృద్ధి నేతతోనే మేమంతా

- దేడ్‌లాఖ్ మెజార్టీ పక్కా
- జై కొడుతున్న గ్రామాలు... కులసంఘాలు
- మనలో మనకే పోటీ అంటూ ప్రచారం

సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధి: ప్రతిక్షణం అన్ని విషయాల్లో అండగానిలుస్తూ అభివృద్ధిలో సిద్దిపేటను అగ్రగామిగా నిలిపిన హరీష్‌రావు వెంటే మేమంతా అంటూ సిద్దిపేట నియోజకవర్గం ఏకపక్షమవుతోంది. ఐదేళ్ల పాటు అండగా ఉండే హరీష్‌రావు కోసం ఒక్క నెల ప్రచారం మేమే చేస్తాం... ఓట్లు మేమే వేస్తాం... దేడ్‌లాఖ్ పక్కా మెజార్టీ ఇస్తామంటూ ఏకపక్షమవుతున్నారు. ప్రతిపక్షాలకు డిపాజిట్లే రాని సిద్దిపేటలో వార్డుకు వార్డుకు, గ్రామానికి గ్రామానికే పోటీ అంటూ మెజార్టీ ఓట్ల సాధన కోసం పోటీ పడుతున్నారు. ఏడవసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న మిగతా 2లో..

## పార్టీల కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్




2 లో

# బీజేపీ టికెట్ దక్కేదెవరికి?



- నాంచుతున్న అధిష్టానం
- అయోమయంలో బీజేపి క్యాడర్

సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధి: బీజేపి మూడు విడతల అభ్యర్థుల లిస్టులో సిద్దిపేట పేరు లేకపోవడం స్థానిక క్యాడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది. ట్రబుల్ షూటర్‌గా పేరున్న మంత్రి హరీష్‌రావు ఏకంగా ఆరుసార్లు అంతకంతకూ రికార్డు మెజార్టీతో గెలుస్తూ వచ్చి ఏడోమారు మరోమారు అభ్యర్థిగా నిలిచారు. ఈసారి బిఆర్ఎస్ ఏకంగా నేరుగా మెజార్టీపై ఫోకస్ పెడితే కనీసం ప్రతిపక్షాలు పోరాటాన్నైనా చేయగలుగుతాయా అన్న సందేహం వ్యక్తమవుతోంది. హరీష్‌రావులాంటి వ్యక్తిని ఢీ కొట్టేందుకు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకోవాల్సిన ప్రతిపక్షాలు కనీసం అభ్యర్థిని కూడా ప్రకటించడంలో చేస్తున్న జాప్యం పట్ల స్థానిక క్యాడర్‌లో నిరుత్సాహం కలుగుతోంది. గురువారం రోజున విడుదలైన మూడవ జాబితాలో హుస్నాబాద్ పేరు రాగా మరోమారు సిద్దిపేట అభ్యర్థిని ప్రకటించకపోవడంపై క్యాడర్‌లో నిరుత్సాహం కలుగుతోంది. లిస్టు విడుదలయ్యేకంటే ముందు వరకు ప్రస్తుత జిల్లా సారథి దూది శ్రీకాంత్‌రెడ్డి పేరు ఖరారైనట్లు మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగినప్పటికీ లిస్టులో మాత్రం సిద్దిపేట పేరే లేకపోవడంతో కార్యకర్తలు ఉసూరుమన్నారు. నిన్న మొన్నటి వరకు ఖచ్చితంగా మూడవ విడత లిస్టులో సిద్దిపేట పేరుంటుందని భావించగా టికెట్ కోసం ప్రస్తుత జిల్లా సారథి దూది శ్రీకాంత్‌రెడ్డి, పట్టణంలో ఉన్న ఏకైక కౌన్సిలర్ కొత్తపల్లి వేణుగోపాల్, గాదగోని చక్రధర్‌గౌడ్ పేరు వినిపించగా మరో కోణంలో కరీంనగర్ జిల్లా పరిషత్ ఛైర్మన్ తుల ఉమ పేరు సైతం చర్చకు వచ్చింది మిగతా 2లో..

# బీజేపీ టికెట్ దక్కేదెవరికి?

మొదటి పేజీ తరువాయి..

పేరు అటుంచి టికెట్ కోసం వీరి మధ్య హోరాహోరీగా తమకంటే తమకంటూ ఊహాగానాలు సాగినప్పటికీ చివరకు మొండిచేయి లభించింది.

**-పారాచూట్‌కే టికెట్ కావచ్చు**

సిద్దిపేట అభ్యర్థి విషయంపై బీజేపి అధిష్టానం అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందా.. లేకుంటే అసలే పట్టించుకోవడం లేదా అనే అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి. సిద్దిపేట పక్కనే ఉన్న గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఢీ కొనేందుకు ఏకంగా ఈటల రాజేందర్‌నే రంగంలోకి దించిన బీజేపి సిద్దిపేటలాంటి హరీష్‌రావు కంచుకోటను ఢీ కొట్టేందుకు మరెవరి కోసమైనా ఎదురు చూస్తుందా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. లేదంటే ఎవ్వరికి టికెట్ ఇచ్చినా కనీస ప్రతిఘటన కూడా ఉండదని భావించి చివరి వరకు తూతూ మంత్రంగానే పేరును ప్రకటిస్తారా అన్న గుసగుసలూ వినిపిస్తున్నాయి.

**-చేజారుతున్న క్యాడర్**

అభ్యర్థి ప్రకటన ఆలస్యమవుతున్న వేళ బీజేపి క్యాడర్ చేజారిపోతోంది. ఇప్పటికే గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిలో కొంతమంది ఇప్పటికే గులాబీ గూటికి చేరుకోగా నిన్నమొన్న మహిళా విభాగం సైతం కమలాన్ని వీడి గులాబీ తీర్థం పుచ్చుకుంది. ఇలాగే నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తే బీజేపికి కనీస క్యాడర్ కూడా మిగలదనేది కరుడుగట్టిన కాషాయ నేతలు చెబుతున్న అభిప్రాయం. ఏది ఏమైనా బీజేపి అభ్యర్థి ప్రకటన ఆలస్యమవుతున్నకొద్దీ క్యాడర్ చేజారుతుందనేది మాత్రం కాదనలేని వాస్తవం. ఒకవేళ పారాచూట్‌కిచ్చినా ప్రభావం మాత్రం ఉండకపోవచ్చు. కనీసం ఇప్పటి వరకు కష్టకాలంలో పార్టీ జెండాను మోస్తున్న వారికే టికెట్ ఇస్తే కనీసం క్యాడర్‌లో కాసింత జోర్ పెరుగుతుందనేది మాత్రం కాదనలేని వాస్తవం.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**-ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాల ఫ్లాగ్‌మార్చ్**

**-హుస్నాబాద్ సిఐ కిరణ్**



హుస్నాబాద్, నవంబర్ 02, మనం న్యూస్ః శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినట్లయితే అట్టి వారిపై చట్టరీతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హుస్నాబాద్ సిఐ కిరణ్ హెచ్చరించారు. సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం గురువారం రోజున హుస్నాబాద్ మండల పరిధిలోని పొట్లపల్లి, పందిళ్ళ, కూచనపల్లి, కోహెడ మండల పరిధిలోని నకిరికొమ్ముల, శ్రీరాములపల్లి, తంగెళ్లపల్లి, శనిగరం, అక్కన్నపేట మండలంలోని కుందనవానిపల్లె, గండిపల్లి రామవరం, గౌరవెల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు శాంతియుంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు చాలా విలువైనదని, ఎవరు కూడా ఇతరులను ప్రలోభాలకు గురి చేయవద్దని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినట్లయితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మద్యానికి, డబ్బులకు, ఇతర వస్తువులకు ప్రలోభాలకు గురి కావద్దని, భవిష్యత్తును నిర్ధారించే ఓటును వజ్రాయుధంగా వాడుకొని తమకు నచ్చిన నాయకుడికి స్వేచ్ఛగా స్వతంత్రంగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా పారామిలిటరీ బలగాలు, స్థానిక పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అట్టి ఫిర్యాదులుంటే 1950 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.



# అభివృద్ధి నేతతోనే మేమంతా

మొదటి పేజీ తరువాయి..

హరీష్‌రావుకు దేడ్‌లాఖ్ మెజార్టీని గిఫ్ట్‌గా ఇస్తామంటూ పల్లెలు, కుల సంఘాలు ఏకమవుతున్నాయి.

**-ఇబ్రహీంనగర్‌లో...** చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌లో తుర్కకాశీ సంఘం, రామన్నపల్లి ప్రజలు తమ ఓట్లన్నీ గంపగుత్తగా హరీష్‌రావుకే అంటూ తీర్మానం చేశారు. ఈ తీర్మాన కాపీలను జెడ్పి ఛైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలకు అందజేశారు. ఆపద అంటే చాలు మరుక్షణం ఆలోచించకుండా స్పందించే మనిషి హరీష్‌రావు అని, అభివృద్ధిలో సిద్దిపేటను మేటిగా నిలిపిన నాయకుడితోనే మేముంటామన్నారు.

**జై కొట్టిన జేపి తండా**

నంగునూరు మండలం జేపి తండా హరీష్‌రావుకే మా మద్దతంటూ జై కొట్టింది. ముక్త కంఠంతో తమ ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ ఏకతాటిపైకి





వచ్చి తీర్మానం చేసింది. జెపి తండాతోపాటు తిమ్మాయిపల్లి, భాషగూడెం గ్రామంలోని ఆయా కుల సంఘాలు మంత్రి హరీష్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసి మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి తడిసిన ఉమ, రాష్ట్ర ఆయిల్‌పామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలకు అందజేశారు.

**మనలో మనకే పోటీ**

ప్రత్యర్థి మనకు పోటీ కాదని, మనలో మనకే పోటీ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో కన్నా 24వ వార్డే పోలింగ్ శాతం ముందు నిలవాలన్నారు. గురువారంనాడు వార్డులోని బూత్ కన్వీనర్లు, వంద ఓట్ల ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులతో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, గుండ్ల యోగేందర్, ఎడ్ల అరవింద్‌రెడ్డిలతోపాటు సమావేశంలో పాల్గొన్నారు. గెలుపుపై ఎలాంటి అపనమ్మకం లేదని, దేడ్‌లాఖ్ మెజార్టీ లక్ష్యంగానే పని చేయాలని సూచించారు.

## అభివృద్ధి నిరోధకులు కాంగ్రెస్ బీజేపీ నాయకులు

**లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవి రవిందర్**



కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జిల్లా లైబ్రరీ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్, ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర సభ్యులు కోల సద్గుణ మండలంలోని మంగోల్ గ్రామంలో సర్పంచ్ కిరణ్ కుమార్‌చారి ఆధ్వర్యంలో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అయిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించారు. మోసపోతే గోసపడుతామని, కాంగ్రెస్, బీజేపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, వారు అభివృద్ధి నిరోధకులు అన్నారు. అందరం కలిసి కట్టుగా ఉండి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని మరింత అభివృద్ధి సాధించుకుందామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుల్లజ్ కిరణ్‌కుమార్‌చారి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, సర్పంచ్‌లు కనకయ్య, కోల శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, కందూరి ఐలయ్య, రిషి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, రమేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీల కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

**త్వరలోనే ఓటరు జాబితా అందిస్తాం**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్**



సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో జరిగే రాజకీయ పార్టీల వివిధ కార్యకలాపాలను తప్పనిసరిగా ముందస్తు అనుమతితోనే నిర్వహించాలని పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో మూడు, గజ్వేల్ నియోజకవర్గంలో 10 పోలింగ్ స్టేషన్‌ల పేర్లలో మార్పుల గురించి రాజకీయ పార్టీల సభ్యులతో చర్చించారు. ఈసి మార్గదర్శకాల ప్రకారం ఓటరు లిస్టు త్వరలో అందిస్తామన్నారు. జిల్లాలో దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు ఉన్న వారు ఫామ్ - 12 డి ద్వారా నమోదు చేసుకోవాలని సువిధ యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే నియోజకవర్గ ఆర్ఓ అనుమతి కోసం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ సమావేశంలో దుబ్బాక, హుస్నాబాద్ ఆర్ఓలు గరీమా అగ్రవాల్, బెన్‌షాలమ్, ఆయా పార్టీల ప్రతినిధులు మోహన్‌లాల్, బోగి శ్రీనివాస్, ఎండి. మునీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన ప్రతాప్‌రెడ్డి



కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్ః కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో బిఆర్ఎస్ ప్రచార సభలో ఓ మహిళ పట్ల ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించాడు. గ్రామంలో గురువారం జరిగిన ప్రచార సభలో ప్రతాప్‌రెడ్డి ప్రసంగిస్తుండగా అక్కడకు హాజరైన మహిళలు ఏం చేశారని, ఏం చేస్తారని పదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. దీంతో మహిళలు ఎదురు తిరగడం జీర్ణించుకోలేని ప్రతాప్‌రెడ్డి అసహనానికి గురై వేదిక నుండి అర్ధాంతరంగా దిగి గొడవ చేస్తున్న మహిళను 'మనిషివేనా... నీకు రీతి ఉందా...?' అని నెట్టేసి అక్కడి నుండి వెళ్లిపోయాడు. దీనిపై పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్‌రెడ్డి తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.

# యాదవులను మోసం చేయడం సరికాదు




## పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ చేయాలి

### యాదవ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షులు మీసం నాగరాజు యాదవ్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 02, మనం న్యూస్: పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సిద్దిపేట నియోజకవర్గంలో యాదవులకు ఏసి కన్వెన్షన్ హాల్ కోసం ఐదు కోట్లు కేటాయించాలని యాదవ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేయకుండా డిడిలు కట్టించుకొని కాలయాపన చేస్తూ యాదవులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు కోసమే యాదవులను వాడుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయదలచినప్పుడు సర్వే చేసి 7.30 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించిందని, అందులో నుండి కేవలం 3.9 లక్షల లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేశారన్నారు. రెండో విడతగా లబ్ధిదారుల నుండి డిడి కట్టించుకున్న ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. సిద్దిపేట జిల్లా కూడా సుమారు 12 వేలకు పైగా డిడిలు కట్టించుకొని గొర్రెల పంపిణీని ఎందుకు చేయలేదో యాదవులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని కుల సంఘాల మాదిరిగా గొల్లకురుమలకు కూడా ఐదు కోట్ల రూపాయలతో ఏసి కన్వెన్షన్ హాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సమ్మేళనం రాష్ట్ర కార్యదర్శి కుమార స్వామి, నాయకులు జయంత్, చింతల రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదు




సిద్దిపేట అర్బన్, నవంబర్ 02, మనం న్యూస్: తెలంగాణ ఉద్యమ సమయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని సైతం లెక్క చేయకుండా జై తెలంగాణ అంటూ నినదించిన తమకు ఎలాంటి న్యాయం జరగలేదని కానిస్టేబుల్ గుమ్మడి శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమానికి వెన్నుదన్నుగా డ్యూటీలో ఉంటూ డ్యూటీని సైతం లెక్కచేయకుండా జై తెలంగాణ అని అన్నందుకు అప్పటి ప్రభుత్వం తమకు రావాల్సిన ఇంక్రిమెంట్‌లు ఆపిందని,తెలంగాణ సాధించిన తర్వాత సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తమకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. అందుకే ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుంటాయని భావిస్తే జీవితాలు ఆగమయ్యాయన్నారు. తమకు అన్ని విధాలా ఆదుకుంటామన్న నాయకులు ఇప్పుడు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరినట్లు, యావత్ తెలంగాణ ప్రజానీకం మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో చల్లా రవీందర్‌రెడ్డి, లింగమూర్తిగౌడ్, మందకృష్ణ, బండారి లింగంలు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆకాంక్ష సిద్ధికై యుగ తులసి పార్టీ




సిద్దిపేట అర్బన్, నవంబర్ 02, మనం న్యూస్: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుంటాయని భావించి ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బలిదానాలు చేసుకుంటే నేడు ఆ కల నెరవేరలేదని తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు రఘుమారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలంగాణ జేపిసి, యుగ తులసి పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డిలో వందలాదిగా నామినేషన్‌లు వేయడానికి సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల, కామారెడ్డి రిటర్నింగ్ అధికారులను కలిసి నామినేషన్ పత్రాలను తీసుకోవడం జరిగిందన్నారు. యుగ తులసి పార్టీ అభ్యర్థిగా గజ్వేల్‌లో రఘుమారెడ్డి, సిద్దిపేటలో కమలాకర్‌రెడ్డి పోటీ చేయనున్నట్లు తెలిపారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ఓడించి రాష్ట్రాన్ని రక్షించుకోవడం కోసం యుగ తులసి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో అమరవీరుల కుటుంబ సభ్యులు మమత, సునీత, లింగమ్మ, సరిత, ఉద్యమకారులు శంకర్‌మోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

### మిరుదొడ్డి ఎస్ఐ నరేష్

మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్: పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా భారీ డిజేలు ఏర్పాటు చేయవద్దన్నారు. డిజే సౌండ్ పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. మైక్‌సౌండ్ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## జాతీయ యోగా పోటీలకు

# రాఘవాపూర్ విద్యార్థి ఎంపిక




సిద్దిపేట రూరల్, నవంబర్ 02, మనం న్యూస్: స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలో అండర్ – 14 విభాగంలో సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పడిగె అవినాష్ జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మంజుభార్గవి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఎంపిపి శ్రీదేవి రాంచందర్‌రావు, ఎస్ఎంసి ఛైర్మన్ కనకరాజులు పిఈటి వెంకటస్వామిని అభినందించారు. ఈ జాతీయ పోటీలు వచ్చే నెలలో త్రిపుర రాష్ట్రం అగర్తలలో జరగనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

## అల్పాహార పథకం ప్రారంభం



కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్: మండల కేంద్రమైన కుకునూ రుపల్లిలో అల్పాహార పథకాన్ని డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. గురువారం కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఇడ్లి, వడ, దోష, బజ్జీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్పాహార పథకాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, విద్యాభ్యాసంలో ముందుండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవయవ దానంపై అవగాహన సదస్సు




సిద్దిపేట అర్బన్, నవంబర్ 02, మనం న్యూస్: అవయవ దానం గురించి, దాని ప్రత్యేక గురించి గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి సైన్స్ వైద్య విజ్ఞాన ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ నేత్ర అవయవ శరీర దాతల సంఘం అధ్యక్షులు ఈశ్వర్ లింగం మాట్లాడుతూ మానవ శరీరంలో అవయవాలు అతి ముఖ్యమైనవని, అవయవ దానం అంతకంటే ముఖ్యమైందన్నారు. అవయవదానంపై లేనిపోని అపోహలు పెట్టుకోకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గోదావరిఖని స్పందన సంస్థ, సూర్యాపేట అమ్మ నేత్ర అవయవ శరీర దాతల సంఘం హైదరాబాద్ సభ్యులు పాల్గొని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, గుండా రమేష్, కిషోర్, కృష్ణచంద్, పిచ్చిరెడ్డి, నాగేశ్వర్, విఠోబా, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు

## -ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ముందుకొస్తున్న ప్రజలు

## -ఇంటింటి ప్రచారంలో బిఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్ః బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల, లింగుపల్లి గ్రామాల్లో మండల ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. దుబ్బాక బిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని





ప్రచారంలో పాల్గొనాలని కోరుకున్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు తెరాస పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికే ఓటేస్తామని ముందుకు వస్తున్నారన్నారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు ఆలోచించి త్వరలోజరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కిష్టయ్య, బాల్‌నర్సింలు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు హైమద్, బిఆర్‌ఎస్ నాయకులు తోట అంజిరెడ్డి, తోట కమలాకర్‌రెడ్డి, సాయిలు, లింగం, మల్లేశం, సత్యనారాయణ, ఐలయ్య, రమేష్, నితిన్, మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల కల్పతరువుగా శ్రీపాద సిద్ధేశ్వరాలయం

### చర్విత మీడోస్‌లో ప్రత్యేక పూజలు



సిద్ధిపేట, నవంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః భక్తుల కోరికలు నెరవేర్చే కల్పతరువుగా శ్రీపాద కార్య సిద్దేశ్వర స్వామి దేవాలయం మారనుందని దత్తక్షేత్రం వ్యవస్థాపకులు కుప్ప శ్రీపాదశర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చర్విత మీడోస్‌లో రోబోటిక్ త్రిడి టెక్నాలజీతో నిర్మించిన దేవాలయంలో రాంపూర్‌లోని దత్త క్షేత్రం నుండి స్ఫటిక లింగం, దత్తాత్రేయ స్వామి విగ్రహాలను, దత్త పాదుకలను అంగరంగ వైభవంగా సిద్దిపేటకు తరలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను పూలరథంపై ఊరేగింపుగా భక్తుల భజనలతో, మహిళల మంగళహారతులతో దేవస్థానానికి తీసుకువచ్చారు.

## అందుబాటులో ఉంటా... ఆదరించండి

### గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి



కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్ః ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని, తనకు ఓటు వేసి ఆదరించాలని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి కోరారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా, మర్పడగ, రాంపల్లి తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లు పరిపాలించిన బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని వైఫల్యాలే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మాత్రమే ఉందని, బిఆర్‌ఎస్ పాలనలో అంతా దోచుకోవడమే జరిగిందన్నారు. ప్రజలకు కష్టసుఖాల్లో అందుబాటులో ఉండేవాడిని ఎన్నుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు తదితరులు పాల్గొన్నారు.





## రేపటి నుండే నామినేషన్‌ల స్వీకరణ

### ఐఓసి భవనాన్ని పరిశీలించిన ఏసిపి సతీష్, సిఐ కిరణ్

హుస్నాబాద్, నవంబర్ 02, మనం న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రేపటి నుండి ప్రారంభం కాబోతున్న నామినేషన్‌ల ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్, సిఐ కరణ్‌లు అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ ఐఓసి భవనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంతో పాటు భవన పరిసరాలను పరిశీలించి ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ ఈనెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్‌లను స్థానిక ఐఓసి భవనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను భవనం నుండి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే నామినేషన్ వేయడానికి అనుమతివ్వాలని సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని సూచించారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా నగదు తరలింపు

### రూ.3 లక్షల 49 వేలు సీజ్ చేసిన పోలీసులు



మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్ః ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండగా పట్టుకున్న సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల చౌరస్తాలో చోటు చేసుకుంది. నగదును సీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు ఫ్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం, ఎస్ఐ నరేష్ తెలిపారు. అల్వాల చౌరస్తా వద్ద అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని జంగపల్లి గ్రామానికి నరసింహులు వాహనాన్ని తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనంలో రూ. 3 లక్షల 49 వేలు ఉండడంతో వాటికి ఎలాంటి రశీదు లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డబ్బులను తీసుకువెళ్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరైనా మద్యం, డబ్బులు తీసుకువెళ్లినా, ఓటర్లకు పంచినా సమాచారం అందించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి బిఆర్‌ఎస్ నాయకుల పరామర్శ



మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్ః మిరుదొడ్డి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వంజరి అంతమ్మ కుటుంబాన్ని గురువారం బిఆర్‌ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 25 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు, బిఆర్‌ఎస్ నాయకులు ధర్మారం మల్లయ్య, ఎర్రోల్ల ఎల్లయ్య, నర్సింలు, బాబు, నర్సయ్య, గొల్ల రాములు, ఎలుముల శేఖర్, నేరెండ్ల పర్శరాములుతోపాటు తదితరులు ఉన్నారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

**-బిఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకోవాలి**

**-గత నాయకుల హయాంలో అక్బర్‌పేట మండలం ఎందుకు చేయలేదు**

**-బీజేపి దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు**

మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్‌: ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభి





వృద్ధి చేస్తానని దుబ్బాక భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్, వీరారెడ్డిపల్లి, జంగపల్లి, అల్మాజీపూర్ గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. గుడికందుల గ్రామానికి చెందిన ఆయా పార్టీల కార్యకర్తలు బీజేపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే రఘునందాన్‌రావుకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, దివంగత నేత రామలింగారెడ్డి ఉన్నప్పటికీ అక్బర్‌పేటభూంపల్లిని ఎందుకు మండల కేంద్రంగా ప్రకటించలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రజల కోసం గళమెత్తిన వ్యక్తినని అన్నారు.



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పాటుపడుతానన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్ నాయకులు తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తనపై విమర్శలు మానుకొని ప్రజాక్షేత్రంలో గెలవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30న జరిగే పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా ఓట్లన్నీ హరీషన్నకే

**జేపి తండా గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం**



నంగునూరు, నవంబర్ 02, మనం న్యూస్‌: ఈనెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే వేస్తామని నంగునూరు మండల పరిధిలోని జేపిత ండా గ్రామస్తులు పేర్కొన్నారు. గురువారం సర్పంచ్ బుక్య బిక్షపతినాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి తడిసిన ఉమ, ఆయిల్‌పామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు పాలనలో అభివృద్ధి ఎంతగానో జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ రంగంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. గత పాలకుల హయాంలో మండలానికి ఒకటి రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలుండేవని, కానీ నేడు ఊరికో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకు మా పూర్తి మద్ధతు తెలుపుతూ మా ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే వేస్తాసి లక్షా 50 వేల పై చిలుకు మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రచార సభలో నిరసన సెగ

**-బందారంలో నిలదీసిన మహిళలు**

**-అసహనంతో వెళ్లిపోయిన నాయకులు**

కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్‌: కొండపాక మండలం బందారం గ్రామంలో బిఆర్ఎస్ ప్రచార కార్యక్రమానికి మహిళలు అడ్డు తగిలారు. పదేళ్ల పాలనలో మాకేం చేశారంటూ నాయకులను నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బందారం గ్రామంలో ప్రచారం కోసం ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు గ్రామానికి చేరుకున్నారు. ఊరేగింపు అనంతరం ప్రచార రథంపై నుండి రైతుబంధు సమతి కోఆర్డినేటర్ దుర్గయ్య మాట్లాడారు. అనంతరం ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తుండగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు అడ్డు తగిలారు. మీరు మాకు ఏం చేశారంటూ నిలదీశారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నుండి కాలువ నిర్మాణం చేయాలని పలుమార్లు మండల నాయకును కోరినా కాలువ నిర్మాణం జరగక పంటలకు సాగునీరు అందడం లేదన్నారు. గ్రామంలో ఇల్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందడం లేదని, గ్రామంలో రోడ్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లు నిర్మించాలన్నారు. రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగినా రుణమాఫీ కాలేదన్నారు. పదేళ్ల కాలంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని



ప్రజాప్రతినిధులను నిలదీశారు. అసహనంతో ప్రతాప్‌రెడ్డి ప్రసంగాన్ని ఆపేసి మహిళల వద్దకు వెళ్లి వారితో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. నిలదీసిన మహిళతో ప్రతాప్‌రెడ్డి దురుసుగా ప్రవర్తిస్తూ పక్కకు నెట్టుకుంటూ వెళ్లిపోయాడు. అభివృద్ధి చేయలేదని నిలదీస్తే తమను దూషిస్తూ వెళ్లిపోయాడని మహిళలు వాపోయారు.

## కేసీఆర్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**-ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్‌: అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్‌కు మద్ధతుగా కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లి, దర్గా, మర్పడగ, రాంపల్లి, ఖమ్మంపల్లి, సిరిసినగండ్ల తదితర గ్రామాల్లో గురువారం భారీ ర్యాలీలు, ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని, గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్‌కు ఓటువేసి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతుబంధు సమితి కన్వీనర్ దుర్గయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, సర్పంచ్‌ల ఫోరం




అధ్యక్షురాలు చిట్టి మాధురి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనెకుమార్, మాజీ ఎంపిపి అనంతుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి సన్మానం



మెదక్/పాపన్నపేట, నవంబర్ 02, మనం న్యూస్‌: మెదక్ మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ ఇటీవల ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికవ్వగా మంబోజిపల్లి ఓఎస్‌డి ఛైర్మన్ వెంకటరమణ సన్మానించారు. ఈ సందర్భంగా వారు ప్రవీణ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవాని కార్తీక్, లక్ష్మణ్, మహేష్, ఉదయ్, స్వామి , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి



పాపన్నపేట, నవంబర్ 02, మనం న్యూస్‌: మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు పిలుపు మేరకు పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్‌పేట గ్రామానికి చెందిన 37 మంది బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ వార్డు మెంబర్ ఉప్పరి శంకర్‌తోపాటు పార్టీలో చేరిన వారికి మండల పార్టీ అధ్యక్షులు గోవిందునాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాబు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట సరిహద్దు చెక్‌పోస్టు వద్ద జిల్లా ఎస్పీ తనిఖీ

**-24 గంటలు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**



సంగారెడ్డి, నవంబర్ 02, మనం న్యూస్‌: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సంగారెడ్డి జిల్లా దిగుల్‌వాడిలో ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నియమావళిని అమలుచేస్తూ అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాల రవాణా అరికట్టేందుకు జిల్లా నలుమూలలా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్టల వద్ద అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. జిల్లా 9 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, 8 అంతర్‌జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో 2,21,27,480రూపాయల నగదు, లిక్కర్‌కు సంబంధించి 339 కేసులు నమోదు చేసి 4098.05 లీటర్ల మద్యాన్ని, 21.27 కిలోల వెండి, 6.96 కిలోల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# ఆత్మీయత పంచుతూ.. అడుగులో అడుగేస్తూ

**-జోరుగా పద్మా దేవేందర్‌రెడ్డి ప్రచారం**

**-అలసట లేకుండా దినమంతా జనంలోనే**

పాపన్నపేట, నవంబర్ 02, మనం న్యూస్‌: మెదక్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మ దేవేందర్‌రెడ్డి ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. గురువారం పాపన్నపేట మండల పరిధిలోని అరికెల, తమ్మాయిపల్లి, నార్సింగి సీతానగరం, బాచారం, ఎనికెపల్లి, చిత్రియాల్, కొడపాక గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు, మైనంపల్లి రోహిత్‌లపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఐదేళ్లు మెదక్ ఎమ్మెల్యేగా పని చేసిన మైనంపల్లి హనుమంతరావు మెదక్ ప్రజలకు అడుక్కోమని ఒక ప్లేటు, ఒక గ్లాసు ఇచ్చారని... చెప్పుకోవడానికి ఏం పని చేశారని విమర్శించారు. నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ గురించి ప్రస్తావిస్తూ ఆయనో చిన్న పిల్లవాడని





కొట్టిపారేశారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తి చేతిలో అధికారం పెడితే నియోజకవర్గం పదేళ్లు వెనక్కు పోతుందని ఓటర్లకు వివరించారు. మైనంపల్లి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొడుతూ దాడులకు ప్రేరేపిస్తున్నారన్నారు. అదేవిధంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ అర్హులైన పేదలకు డబుల్ ఇండ్లు, రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.10 వేలు అందిస్తున్నామని, వృద్ధాప్య పింఛన్ రూ. 2 వేలు, అకాల మరణం చెందిన రైతులకు రైతుబీమా పథకం ప్రవేశపెట్టామన్నారు. మరోసారి బిఆర్‌ఎస్‌కు అధికారమిస్తే రైతుబంధు కింద ఎకరానికి సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని, వృద్ధాప్య పింఛన్ రూ. 3016లకు పెంచుతామని, మహిళలకు రూ. 400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆమె వెంట జిల్లా నాయకులు సోములు, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి పవిత్ర దుర్గయ్య, ఏఎంసి ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలగౌడ్, అరికెల సర్పంచ్ కవిత రవిందర్, నార్సింగి సర్పంచ్ ప్రమీల గోపాల్‌రెడ్డి, బాచారం సర్పంచ్ వెంకటరాములు, ఎనికేపల్లి సర్పంచ్ బద్రి మల్లేశం, కొడపాక సర్పంచ్ సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



గజ్వేల్, నవంబర్ 02, మనం న్యూస్‌: ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతుల పంటలను కొనుగోలు చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లుగా కొనుగోలు చేస్తే రైతులకు కల్లాల వద్ద ధాన్యం పోసుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. కొనుగోలు ఆలస్యం చేయకుండా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపించి రైతులకు త్వరగా డబ్బులు అందేలా చూడాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సరిపడా గోనెసంచులు అందుబాటులో ఉంచాలన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



దౌల్తాబాద్, నవంబర్ 02, మనం న్యూస్‌: అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని షేర్‌పల్లి బందారం గ్రామంలో చోటు చేసుకుంది. మృతునికి భార్య ప్రమీల, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాందపురం యాదగిరి (38) కూలీ పని చేస్తున్నాడు. ఈ క్రమంలో తన సొంత అవసరాల కోసం గత నాలుగు నెలల క్రితం రూ. 40 వేలు మృతుని భార్య ప్రమీల, మరిది ఎల్లం వద్ద అప్పు తీసుకున్నాడు. ఈ అప్పును తిరిగి ఎల్లంకు ఇవ్వాలని ప్రమీల తన భర్తతో తెలుపగా తాను వినకపోవడంతో ఆమెతో గొడవపడ్డాడు. జరిగిన విషయాన్ని వెంటనే మృతుని భార్య మరది మందపురం రమేష్ ఇంటికి వెళ్లి తెలిపింది. కొద్దిసేపటి తర్వాత మృతుని చిన్న కొడుకు అజయ్ ఇంటికి వెళ్లి చూగా తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లోని దూలానికి వైరు తాడుతో ఉరి వేసుకున్నట్లు తెలిపాడు. విషయం తెలిసిన వెంటనే సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని చూడగా మృతి చెంది ఉండడంతో ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశామని, నా భర్త చావుకు ఎవరిపైనా అనుమానాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పద్మా దేవేందర్‌రెడ్డి ప్రచారంలో నిరసన

**-డిడిలు కట్టి ఏడాదిన్నరైనా గొర్రెలు రాలే**

**-డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదని మరికొందరు**

**-రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించాం**

**-కానీ మమ్మల్ని ఆదుకోలేదన్న మహిళలు**

పాపన్నపేట, నవంబర్ 02, మనం న్యూస్‌: పాపన్నపేట మండలంలో బిఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డి పట్ల అరికెల, తమ్మాయిపల్లి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే తమకు చేసిందేమీ లేదన్నారు. అరికెల గ్రామంలో గొర్రెల పంపిణీ కోసం తమ మెడలో ఉన్న పుస్తెలతాడు తాకట్టు పెట్టి డిడిలు కట్టామని, కట్టి ఏడాదిన్నర అవుతుందని ఓ గొల్లకురుమ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రెండు నెలల్లోనే గొర్రెలను పంపిణీ చేస్తామని చెప్పారని, ఇంత వరకు గొర్రెల పంపిణీ కాకపోవడంతో ఆమె తీవ్ర నిరాశలో ఉన్నారు. మరో మహిళ డబుల్ బెడ్‌రూమ్ రాలేదని ప్రశ్నిస్తుండగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ముందుకు సాగారు. అదేవిధంగా తమ్మాయిపల్లిలో తమ గ్రామంలో అభివృద్ధి



పనులు జరగడం లేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా గత పర్యటనలో డాక్యాతండాలో పలువురు నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.



## మూడోసారి కేసీఆర్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

### -చింతా ప్రభాకర్

సదాశివపేట, నవంబర్ 02, మనం న్యూస్ః రాష్ట్ర ప్రజలందరూ మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మొగ్గు చూపుతున్నారని, ఈసారి ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని 11వ వార్డు ఇంచార్జ్ అదోని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రికార్డు సాధించడం ఖాయమన్నారు. అనంతరం వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కౌన్సిలర్ పిల్లోడివిశ్వనాథం, రమేష్, నక్క ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు



సదాశివపేట, నవంబర్ 02, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి భారీగా చేరుతు ఆన్నరని బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం కంభాలపల్లి గ్రామం నుండి 30 మైనార్టీ కుటుంబాలు, యువకులు సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, గ్రామశాఖ అధ్యక్షులు మంతూరు సుధీర్‌రెడ్డి, జలీల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు శివరాజ్ పాటిల్, సత్యనారాయణ, మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం చింత ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన పనులను, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీగా చేరుతున్నారన్నారు. వారికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానీ, ఎస్ఎంసి ఛైర్మన్ శేఖర్, భూషణం, మల్లేశం, ఆంజనేయులు, యాదయ్య, బాబర్, పోచయ్య, గౌరీ, మైనార్టీ అధ్యక్షులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న మహిపాల్‌రెడ్డి

### -సంపూర్ణ మద్ధతు తెలుపుతున్న ప్రజలు

### -ప్రచారంలో పాల్గొంటున్న ఆయన సతీమణి, కుమారులు



జిన్నారం, నవంబర్ 02, మనం న్యూస్ః జిన్నారం మండల పరిధిలోని పోతారం, శివానగర్, సోలకపల్లి, కిష్టయ్యపల్లి ఎమ్మెల్యే మమిపాల్ రెడ్డి, సతీమణి యామ్మ, తనయుడు గూ డెం విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఆర్ ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ ప్రజల పూర్తి మద్ధతు కూడగడుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్, నాయకులు వెంకటేశం గౌడ్, ఊట్ల గ్రామ సర్పంచ్ కప్పెర మహేష్, మాజీ సర్పంచ్ జింకల శివరాజ్, వార్డు మెంబర్ దొమ్మ సురేష్, సాయి భరత్, శ్రీనివాస్‌రెడ్డి, బీమ్‌రావ్ , బాలరాజు, వెంకటేష్, మహిళలు నిర్మల ప్రభాకర్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మెదక్‌పై బీజేపీ 'పంజా'

### -మెదక్ బీజేపీ టికెట్ దక్కించుకున్న పంజా విజయ్

### -బిసి బలంతో బరిలో...

### -బీజేపి అధిష్టానానికి కృతజ్ఞతలు



పాపన్నపేట, నవంబర్ 02, మనం న్యూస్ః తెలంగాణ బీజేపి శాఖ విడుదల చేసిన రెండవ లిస్టులో మెదక్ బీజేపి అభ్యర్థిగా పంజా విజయ్‌కుమార్ చోటు దక్కించుకున్నారు. రెండవ లిస్టు అనగానే ఆశావహులు కంతమంది తమ పేర్లు ఉంటాయేమోనని వేచి చూశారు. కానీ అధిష్టానం బిసి సామాజిక వర్గానికి చెందిన పంజా విజయ్‌కే మొగ్గు చూపింది. ఇదివరకే అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు రెడ్డి, వెలమ సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వడంతో బిసి, ఎస్సీ, ఎస్టీ ఓటర్లే లక్ష్యంగా బీజేపి అధిష్టానం ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పంజా విజయ్‌కుమార్‌ను బరిలో దించింది. విజయ్‌కుమార్ సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. హైదరాబాద్‌లో ఉన్నత విద్య అనంతరం యుఎస్ఏలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేసిన విజయ్ సామాన్య ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉద్యోగాన్ని వదిలి కొత్తగా ఏర్పాటైన నిజాంపేట మండల జెడ్పిటిసిగా బిఆర్ఎస్ నుండి గెలుపొందారు. జెడ్పిటిసిగా ప్రతి జెడ్పి సమావేశంలో మండల సమస్యలను సభ దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కారానికి కృషి చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా నియోజకవర్గం లోనూ నిరుపేదలకు సహాయం కోసం ఎదురు చూసిన వారికి తోచిన సాయం చేస్తూ వచ్చారు. ఈ మధ్య కాలంలోనే మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డితో విభేదాలు ఏర్పాడి బిఆర్ఎస్‌ను వీడి బీజేపిలో చేరారు. బీజేపిలో చేరినప్పటి నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్ననలు పొందారు. మెదక్ అభ్యర్థిగా తనను ఎంపిక చేయడం పట్ల అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిసి ఎస్సీ ఎస్టీ ఓటర్లే లక్ష్యంగా నేటి నుండి ముమ్మరంగా ప్రచారంచేయనున్నారు. కాగా నియోజకవర్గంలో ముదిరాజ్ ఓటు బ్యాంక్ ఎక్కువగా ఉండడంతో ఆయనకు కలిసి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## నిబంధనల మేరకు నామినేషన్‌లు స్వీకరించాలి

### -అధికారులు సమన్వయంతో పని చేయాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, నవంబర్ 02, మనం న్యూస్ః నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్న ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా నోడల్ అధికారులు, డిఎస్పీలు, పోలింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి ప్రారంభం కానున్న నామినేషన్‌ల ప్రక్రియకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావ్వివ్వరాదని ఆర్ఓలకు సూచించారు. నాఇనేషన్‌కు సంబంధించి అన్నీ సక్రమంగా పరిశీలించాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి పాటించాల్సిన నియమనిబంధనలు వివరించారు. నవంబర్ 3 నుండి 10వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు సమర్పించవచ్చన్నారు. అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు చేసుకోవచ్చని, అభ్యర్థిని ప్రతిపదించే వ్యక్తి అదే నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలని, జాతీయ లేదా గుర్తింపు పొందిన పార్టీ తరుపున పోటీ చేసే వారు నామినేషన్ వేస్తే వారిని ఒకరు ప్రతిపాదించవచ్చన్నారు. నామినేషన్‌ల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఓటర్లు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. అదేవిధంగా ఈనెల 20వ తేదీలోపు ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలన్నారు. అనంతరం ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ మంచి రోజుల్లో ముహూర్తాలు చూసుకొని నామినేషన్ వేసే అవకాశం ఉందని, ఆయా రోజుల్లో ఎక్కువ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున రిటర్నింగ్ అధికారులు ముందస్తు ప్రణాళికతో అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టరుల చంద్రశేఖర్ , మాధురి, డిఆర్ఓ నగేష్, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు , డిఎస్పిలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించి బిఆర్ఎస్‌ను గద్దె దించాలి

### తూర్పు జయ నిర్మలరెడ్డి



సంగారెడ్డి, నవంబర్ 02, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు తూర్పు జయ నిర్మలరెడ్డి అన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్, సైదాపూర్, తండాలు మాచేపల్లి, మారేపల్లి గ్రామాల్లో జయరెడ్డి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మలజగ్గారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి జగ్గారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మద్యం బెల్టు షాపులు అడుగడుగునా ఏరులై పారుతున్నాయని, నిరుద్యోగ సమస్యల ు. రాష్ట్రంలో ప్రజలు ఆశించిన ఫలితంగా పరిపాలన కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలకు కర్ణాటక రాష్ట్రం మాదిరిగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సదాశివపేట ఏఎంసి ఛైర్మన్ మమత కుమార్, వెంకటేశం, వంశీధర్ గౌడ్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# రెండవ రోజు సాగిన రాజశ్యామల యాగం

**-యాగంలో పాల్గొన్న సీఎం కేసీఆర్ దంపతులు**

**-హాజరైన ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**

గజ్వేల్, నవంబర్ 02, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వేదికగా చేపట్టిన రాజశ్యామల సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం రెండవ రోజూ కొనసాగింది. యాగంలో గురువారం రోజున ప్రధానంగా రాజశ్యామల యంత్రపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దంపతులు స్వయంగా పూజలో పాల్గొన్నారు. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వాత్మానందేంద్ర స్వాములతోపాటు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ యాగ క్రతువును పర్యవేక్షిస్తున్నారు. యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శివకామ సుందరిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ యాగంలో మొత్తం మూడు లక్షలకు మించి రాజశ్యామల మూల మంత్రాలను హవనం చేస్తారు. అలాగే 11 సార్లు శూలిని దుర్గ కవచ పారాయణం ఉంటుందని వైదిక నిర్వాహకుల సమాచారం. సర్వలోక సంరక్షణార్థం ఇంద్రసూక్త హోమం, నవగ్రహ సూక్తహోమం నిర్వహించారు. షడావరణ సహిత మూలమంత్రాలతో సుబ్రహ్మణ్య కవచయాగం సైతం నిర్వహించగా ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.









## కేసీఆర్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ**



జగదేవ్‌పూర్, నవంబర్ 02, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, జగదేవ్‌పూర్ ఇంచార్జ్ రాధాకృష్ణశర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని సతాయగూడ, మునిగడప గ్రామాల్లో పార్టీ ప్రచారాన్ని మండల పార్టీ అధ్యక్షులు పనిగట్ల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్‌ను గెలిపించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంతాయగూడ గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయన్న సంగతి తెలుసునని ఈ విషయమై మంత్రితో మాట్లాడానని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల అనంతరం భూ సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి కుంకుమ బొట్టు పెట్టి మహిళలకు కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కొండపోచమ్మ ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రచార రథం ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్

గజ్వేల్, నవంబర్ 02, మనం న్యూస్ః గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్ని గురువారం మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి ప్రారంభించారు. 15వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని, ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరాన్నరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్‌మీరా, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఈటల కేసీఆర్‌ను ఓడించడం ఖాయం

**-కొండపోచమ్మ ఆలయం నుండి ఈటల ప్రచారం ప్రారంభం**

**-బీజేపి మేనిఫెస్టో కమిటీ సభ్యులు కప్పర ప్రసాద్‌రావు**



గజ్వేల్, నవంబర్ 02, మనం న్యూస్ః ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గజ్వేల్‌లో గెలిచేది ఈటల రాజేందరే అని, ఈటల రాజేందర్ చేతిలో కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని బీజేపి మేనిఫెస్టో కమిటీ సభ్యులు కప్పర ప్రసాద్‌రావు, బీజేపి రాష్ట్ర నాయకులు గాడిపల్లి భాస్కర్ అన్నారు. గురువారం వారు గజ్వేల్‌లో విలేకర్లతో మాట్లాడారు. గజ్వేల్ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదని, గజ్వేల్‌ను ముంచింది చాలదా అని మంత్రి హరీష్‌రావును ప్రశ్నించారు. గత ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాలని హరీష్‌రావు ప్రతాప్‌రెడ్డికి డబ్బులు ఇచ్చిన మాట నిజమా అబద్ధా హరీష్‌రావు, ప్రతాప్‌రెడ్డిలు బయటపెట్టాలన్నారు. ఇద్దరు తేలుకుట్టిన దొంగల్లా ఒకే పార్టీలో ఉంటూ గజ్వేల్ ప్రజలను రాచి రంపాన పెడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలను, ప్రజాప్రతినిధులను ఏనాడైనా కలిశాడా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని అడిగితే బెదిరింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కేసీఆర్ ఇంట్లో నుండే పథకాలు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. నేడు ఉదయం 9 గంటలకు కొండపోచమ్మ అమ్మవారిని ఈటల రాజేందర్ దర్శించుకొని మార్కుక్, ములుగు, వర్గల్ మండలాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారన్నారు. ఈటల రాకతో బిఆర్ఎస్ నేతల్లో గుబులు రేగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జశ్వంత్‌రెడ్డి, రమణ, ఎల్లు రామిరెడ్డి, నందన్ గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భయపడే నైజాం నాది కాదు

### దళితుల బతుకులు మారాలంటే బీజేపి రావాలి

### -తొమ్మిదేళ్లలో సేవ చేయని వ్యక్తి ఇప్పుడేం సేవ చేస్తాడు

### -బీజేపితోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం

### -బీజేపి దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్/చేగుంట, నవంబర్ 02, మనం న్యూస్ః బిఆర్ఎస్ నాయకులు తనపై ఎన్ని కుట్రలు కుతంత్రాలకు తెరలేపినా తాను దేనికీ భయపడనని, ప్రజల కోసం ప్రజాక్షేత్రంలోకి వ చ్చానని, ప్రజల కోసం ముందుంటానని భయపడే నైజా నాది కాదని ఆయన పేర్కొన్నారు. గురువారం రోజున చేగుంట మండలంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమని, అభివృద్ధి చెందాలంటే బీజేపి అధికారంలోకి రావాల్సిందే అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేవలం సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల పట్టణాలను మాత్రమే అభివృద్ధి చేసి మిగతా వాటిని చిన్న చూపు చూస్తుందని, ముఖ్యంగా దుబ్బాకపై మంత్రి హరీష్‌రావు వివక్ష చూపుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి బీజేపిని గెలిపించినట్లయితే సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల మాదిరిగా అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రంలో దళితుల బతుకుల్లో ఈ తొమ్మిదిన్నరేండ్లలో ఎలాంటి మార్పు రాలేదని, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు కేవలం హామీల వరకే బిఆర్ఎస్ పరిమితం చేసిందని, దళితుల బతుకులు మారాలంటే బీజేపి అధికారంలోకి రావాల్సిన అవసర ఉందన్నారు. ఇచ్చిన రెండున్నరేళ్ల అవకాశంలో పిట్టల తండాకు మట్టి రోడ్డుకు లక్ష రూపాయల తన సొంత నిధులు ఇవ్వడం జరిగిందని, గెలిచిన వెంటనే పిట్టతండాకు స్కూల్ ఏర్పాటు చేస్తానన్నారు. అదేవిధంగా ప్రధాన కూడలిపై ఉన్న బోనాల గ్రామానికి కనీసం బస్‌స్టాండ్ కూడా నిర్మించి ఇవ్వలేని స్థితిలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఉన్నాడని, తొమ్మిదేళ్లలో ఎంపిగా ఉండి చేయలేనిది ఎమ్మెల్యేగా ఏం చేయగలడని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం కరోనా సమయంలో అందరికీ ఉచితంగా కరోనా వ్యాక్సీన్ అందించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, బీజే పి పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతాన న్నారు. అంతకుముందు మండల పరిధిలోని పులిమామిడి గ్రామ మాజీ ఎంపిటిసి నెల్లూరి సిద్ధిరాములు బిఆర్ఎస్ పార్టీని వీడి తన అనుచరులతో కలిసి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్న పాండు, చింతల భూపాల్, గోవింద్, మంద బాలచంద్రం, నాగభూషణం, సిద్ధిరాములు, రాతన్నయ్య, రఘువీర్ పాల్గొన్నారు.







# బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం



దుబ్బాక టౌన్/చేగుంట, నవంబర్ 02, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు నిత్యం ప్రజల కోసం ఆరాటపడే పార్టీ బిఆర్ఎస్ అని, ప్రజా నేత సీఎం కేసీఆర్ అని మూడవసారి హ్యాట్రిక్ విజయం బిఆర్ఎస్‌దే అని మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం రోజున చేగుంటలో జరిగిన బూత్ కమిటీ సమావేశానికి మంత్రి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. దుబ్బాక అంటే సీఎం కేసీఆర్‌కు అమితమైన ప్రేమ అని, హైదరాబాద్-సిద్దిపేట జంట నగరాల మాదిరిగా దుబ్బాక-సిద్దిపేటలకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. ఉప ఎన్నికల్లో ఏం కోల్పోయామో ఇప్పటికే గ్రహించారని, నవంబర్ 30న కారు ప్రభంజనం ఖాయమన్నారు. దుబ్బాక అభివృద్ధికి తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని, సిద్దిపేట మాదిరిగా దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. నేడు కత్తి దాడి నుండి తృటిలో ప్రాణాపాయం నుండి ప్రభాకర్‌రెడ్డి తప్పించుకొని చికిత్స పొందుతున్నాడని, ఎంతో మృదు స్వభావి అయిన కొత్త ప్రభాకర్‌రెడ్డిని మనమందరం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రభాకర్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన సూచించారు. నిత్యం ప్రజల కోసం తపించే వ్యక్తికి ఇలాంటి ఘటన ఎదురవడం చాలా బాధాకరంగా ఉందని, ఇలాంటి కష్టకాలంలో ప్రతి కార్యకర్త ఒక నాయకుడై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీజేపి, కాంగ్రెస్‌లకు కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి సత్తా చాటాలన్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీలు మాటలకు తప్పితే చేతల్లో ఏమీ ఉండదని, కాంగ్రెసోళ్లు కరెంటు ఎందుకు అంటారని, బీజేపి వాళ్లు ధాన్యం కొనమని అంటారని ఈరెండు పార్టీలు రైతులకు అన్యాయం చేసేవి తప్ప న్యాయం చేసేవి కాదన్నారు. కావున బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ మాయమాటలు ప్రజలు నమ్మరు

### -కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దుబ్బాక టౌన్, నవంబర్ 02, మనం న్యూస్ః బిఆర్ఎస్ చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో 17వ వార్డుకు చెందిన పలువురు మహిళలు, మండల పరిధిలోని రాజక్కపేటకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలతో, అమలు చేయని హామీలతో ప్రజలు విసిగిపోయారని,ఈసారి ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తి కాంగ్రెస్ కార్యకర్త అని తప్పుడు ప్రచారానికి తెరలేపరన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నేటి నుండి ప్రతి కార్యకర్త ఒక నాయకుడిగా పని చేయాలని, నా కోసం 30 రోజులు పని చేస్తే ఐదేళ్లు మీకు సేవ చేస్తానన్నారు. ముత్యంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తానన్నారు.

ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, మున్సిపల్ అధ్యక్షులు యేసురెడ్డి, జనరల్ సెక్రటరీ మంద శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.